# కపిల పాట

మాను మాను పువ్వు గాచె
మాని కింద రాశి పోసె
ఇప్పిమాను పువ్వుగాచె
ఇప్పుడిరిగె నా మనసు

ఈత మాను ఇల్లు కాదు
తాటి మాను తావు కాదు
సక్కనోడు మంచి మొగుడు కాదు
తగరు అసలు బంగారు కాదు

బాపి గంగా బల్లారిగంగా
భారమంతా మోపినాము
బాపిలోని సిరి బాలగంగా
బాలలెద్దులు నీ భారమమ్మ

తోటకాడ బొమ్మన్నకీ
ఆవునెయ్యి అరటిపండు
బాపికాడ బొమ్మన్నకీ
మల్లెపూల మెడదండ

Keywords: kapila pATa, rAyalaseema jAnapada sAhityam, raayalaseema jaanapadam, bAlaganga, eeta mAnu, moguDu